DD9 వార్త
తెలుగు దినపత్రిక
www.dd9vaartha.com
సంపుటి : 01 సంచిక : 68 శుక్రవారం, అక్టోబర్ 24, 2025, పేజీలు - 06 వెల : 3/-

## నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..

మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!

నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు

ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం

నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు

2లో

## టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం ప్రతీ శనివారం అక్కడకు ప్రత్యేక బస్సులు



2లో

## ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

### తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం..

ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలున్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హులే!

పంచాయతీరాజ్ చట్టంలో కీలక సవరణ దిశగా రేవంత్ సర్కారు

ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణకు ఆమోదం

త్వరలో అమలులోకి రానున్న కొత్త విధానం





**హైదరాబాద్,అక్టోబర్23 :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు మిగతాది 2లో...

## అందరూ కలసికట్టుగా ప్రచారం చేయండి



- భారీ మెజార్టీతో.. సునీత గెలవాలి
- వచ్చే 15 రోజులు కీలకం
- ఎర్రవల్లి ఫామ్ హౌస్లో కీలకనేతలతో భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం వ్యూహంపై చర్చ

**హైదరాబాద్ :** రాబోయే 15 రోజులే కీలకమ ని, నేతలందరూ అందర్శిన మన్వయం చేసుకుంటే ఎన్నికల ప్రచారాన్ని తీవ్రతరం చేయాలని గులాబీ దళపతి కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేప థ్యంతో కేసీఆర్ ఎర్రవల్లిలో పలువురు పార్టీ నేతలతో గురువారం సమావేశమ య్యారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాక రావు. మిగతాది 2లో...

## వీడిన ఉత్కంఠ..

### బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్



సీట్ల పంపకాలపై ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య వీడిన ప్రతిష్టంభన

రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ అధికారిక ప్రకటన

కూటమిలో ఆర్జేడీకి 143 అసెంబ్లీ స్థానాలు ఖరారు

డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరు ప్రకటన

కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో వివాదానికి తెర

**బీహార్ :** రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతిపక్ష 'మహాఘటబంధన్' (మహాకూటమి) తన ముఖ్యమంత్రి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్ నాయకత్వంలోనే కూటమి ఎన్నికల బరిలోకి దిగనుందని స్పష్టం చేసింది. మిగతా 2లో..

## రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

ఎవరికి వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు

కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు

సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్, అక్టోబర్23 :** సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. మిగతా 2లో...

## గ్రూప్-1 పరీక్షను రద్దు చేయించండి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులను



2లో.

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

### ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు



**మెల్‌బోర్న్,అక్టోబర్23** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. మిగతా 2లో..

## మంత్రితో వివాదం



### తెలంగాణ ఐఏఎస్ రాజీనామా

- ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ
- రిజ్వీ వీఆర్ఎస్‌ను తిరస్కరించాలంటూ సీఎస్‌కు మంత్రి జూపల్లి లేఖ
- రిజ్వీ స్థానంలో ఎం. రఘునందన్ రావుకు పూర్తి అదనపు బాధ్యతలు

**హైదరాబాద్,అక్టోబర్23 :** తెలంగాణ ప్రభుత్వంలో ఒక సీనియర్ ఐఏఎస్ అధికారికి, మంత్రికి మధ్య జరిగిన తీవ్ర వివాదం ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు (వీఆర్ఎస్) దారితీసింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో తలెత్తిన విభేదాల కారణంగా వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ బుధవారం తన పదవికి వీఆర్ఎస్ తీసుకున్నారు. నిజాయతీపరుడైన అధికారిగా పేరున్న రిజ్వీ, వ్యక్తిగత కారణాలతోనే పదవీ విరమణ చేస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ, మిగతా 2లో..

## నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..

మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!

నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు

ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం

నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు




2లో.

## తక్షణ సహాయ చర్యలు

దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు

తక్షణమే విడుదల చేయాలని అధికారులకు ఆదేశం

మంత్రులు, సీఎస్, కలెక్టర్లతో సీఎం టెలీకాన్ఫరెన్స్



**దుబాయ్ :** రాష్ట్రంలో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తు తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రిచంద్రబాబు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ పాలనను పరుగులు పెట్టించారు. దుబాయ్ నుంచే ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహి ంచి, తక్షణ సహాయ క చర్యలకు కీలకఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో..

## మంత్రితో వివాదం... ఉద్యోగానికి తెలంగాణ ఐఏఎస్ రాజీనామా

**(మొదటి పేజీ తరువాయి)**
దీని వెనుక లిక్కర్ హెూలోగ్రామ్ టెండర్ల వివాదం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

**వీఆర్ఎస్‌ను అడ్డుకోవాలని మంత్రి ప్రయత్నం**
మద్యం సీసాలపై అతికించే హై-సెక్యూరిటీ హెూలోగ్రామ్‌ల టెండర్ల ప్రక్రియను రిజ్వీ ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. దీనివల్ల పాత వెండర్‌కే ప్రయోజనం చేకూరిందని ఆయన విమర్శించారు. ఈ వ్యవహారంలో రిజ్వీ తీరు తీవ్ర తప్పిదమని, క్రిమినల్ చర్యలకు ఆస్కారం ఉందని పేర్కొంటూ, ఆయన వీఆర్ఎస్ దరఖాస్తును తిరస్కరించాలని కోరుతూ మంత్రి జూపల్లి స్వయంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి (సీఎస్) బుధవారం లేఖ రాయడం కలకలం రేపింది. అయితే, ప్రభుత్వం మంత్రి అభ్యంతరాలను పక్కనపెట్టి రిజ్వీ వీఆర్ఎస్‌ను ఆమోదించింది. ఆయన స్థానంలో వాణిజ్య పన్నుల కమిషనర్ ఎం. రఘునందన్ రావుకు రెవెన్యూ (వాణిజ్య పన్నులు %�iu% ఎక్సైజ్) శాఖ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.

**వివాదానికి నేపథ్యం ఇదే**
నకిలీ మద్యం, అక్రమ రవాణా, ఎక్సైజ్ పన్ను ఎగవేతను అరికట్టేందుకు హెూలోగ్రామ్‌లు కీలకం. వీటి టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని గత ఏడాది ఆగస్టు నుంచే తాను రిజ్వీకి సూచిస్తున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. అయితే, సెప్టెంబర్‌లో రిజ్వీ టెండర్ల నిపుణుల కమిటీని పునర్‌వ్యవస్థీకరించాలని ప్రతిపాదించడమే కాకుండా, ఛైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ ప్రతిపాదనను మంత్రి తిరస్కరించినా, రిజ్వీ ఆ ఫైలును మంత్రిని కాదని నేరుగా ముఖ్యమంత్రికి పంపడంతో వివాదం ముదిరింది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 23 కంపెనీలు బిడ్లు దాఖలు చేసినా టెండర్ల ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో, ఈ ప్రతిష్టంభన నడుమ రిజ్వీ వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

**రాజకీయ రంగు పులుముకున్న వివాదం**
ఈ పరిణామంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు అవినీతి సొమ్ము పంపకాల విషయంలో గొడవ పడుతున్నారని, దానికి అధికారులు భాగస్వాములు కాకపోవడంతో వారిని వేధిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మంత్రి జూపల్లి చెప్పిన మాట వినలేదన్న కోపంతోనే రిజ్వీ వీఆర్ఎస్‌ను కూడా అడ్డుకోవాలని చూశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అక్రమాల్లో భాగస్వాములైతే గతంలో కొందరు అధికారుల మాదిరిగా జైలుకు వెళ్లాల్సి వస్తుందని తెలిసే అధికారులు పదవుల నుంచి తప్పుకుంటున్నారని కేటీఆర్ గురువారం వ్యాఖ్యానించారు.

## బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్

**(మొదటి పేజీ తరువాయి)**
పాట్నాలోని మౌర్య హెూటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి భాగస్వామ్య పక్షాల నేతల సమక్షంలో ఈ కీలక ప్రకటన వెలువడింది. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, బీహార్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ అశోక్ గెహ్లాట్.. తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తూ నిర్ణయాన్ని వెల్లడించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరును కూడా ఆయన ఖరారు చేశారు.
"తేజస్వి యాదవ్ ఒక యువ నాయకుడు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి. ఆయనకు సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉంది. అందుకే, ఆయన నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని మేమంతా నిర్ణయించాం" అని అశోక్ గెహ్లాట్ ఈ సందర్భంగా తెలిపారు.
సీట్ల పంపకాలు, సీఎం అభ్యర్థిత్వంపై ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. 2020 ఎన్నికల్లో కేవలం 19 సీట్లు గెలిచినప్పటికీ, ఈసారి కూడా తమకు 70 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే, కాంగ్రెస్ గత ప్రదర్శన దృష్ట్యా అన్ని సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుముఖత చూపలేదు. దీంతో కూటమిలో ప్రతిష్టంభన ఏర్పడింది.
పరిస్థితి చేయిదాటిపోతుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. సమస్య పరిష్కార బాధ్యతను అశోక్ గెహ్లాట్‌కు అప్పగించింది. బుధవారం పాట్నాకు చేరుకున్న ఆయన.. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి, తేజస్వి యాదవ్‌లతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగానే కూటమిలోని అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, అందరం కలిసికట్టుగా ఎన్నికల్లో పోరాడతామని గెహ్లాట్ ప్రకటించారు.
తాజా ఒప్పందం ప్రకారం, ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేయనుంది. ఈ నిర్ణయంతో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయేను ఎదుర్కొనేందుకు మహాకూటమి ఐక్యంగా సిద్ధమైనట్టయింది. ఈ పరిణామం కూటమి ప్రచారానికి కొత్త ఊపునిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గ్రూప్-1 పరీక్షను రద్దు చేయించండి

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

**(మొదటి పేజీ తరువాయి)**
తెలంగాణలో ఇటీవలే నియామక ప్రక్రియ పూర్తి చేసుకున్న గ్రూప్-1 పరీక్షపై తీవ్ర దుమారం రేగింది. ఈ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడం సంచలనంగా మారింది. గ్రూప్-1 నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని, రాష్ట్రపతి ఉత్తర్వులను సైతం ఉల్లంఘించారని ఆమె తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కవిత తన లేఖ ద్వారా సీజేఐని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో 562 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో కవిత ఫిర్యాదు ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు కవిత వెల్లడించారు. ప్రశ్నాపత్రాల అనువాదంలో (ట్రాన్స్‌లేషన్) లోపాల వల్ల ప్రొఫెసర్లు, లెక్చరర్లు సమాధాన పత్రాలను సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, దీంతో మార్కుల్లో భారీ వ్యత్యాసాలు వచ్చాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె తెలిపారు. అంతేకాకుండా, ప్రిలిమ్స్ పరీక్షకు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్ పరీక్షకు మరో హాల్ టికెట్ నంబర్ కేటాయించడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోందని విద్యార్థులు ఆరోపిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపి, గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## తక్షణ సహాయ చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**
వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సంబంధిత మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాల తీవ్రత ఎక్కువగా ఉన్న నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు తక్షణ సహాయక చర్యల కోసం రూ. 2 కోట్ల చొప్పున అత్యవసర నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. మిగిలిన వర్ష ప్రభావిత జిల్లాలకు కూడా రూ. 1 కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు, కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు రాష్ట్ర విపత్తు స్పందన దళాలను (ఎస్డీఆర్ఎఫ్) వెంటనే తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు. నెల్లూరు జిల్లాలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, జాతీయ విపత్తు స్పందన దళాలను (ఎన్డీఆర్ఎఫ్) కూడా రంగంలోకి దించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## అందరూ కలసికట్టుగా ప్రచారం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**
సునీతా లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు. ఎమ్మెల్సీలు, కీలక నేతలు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కేసీఆర్ వారితో చర్చించారు. ప్రస్తుతం స్తుతం నియోజ నియోజకవర్గంలో నెలకొన్న పరి ణామా లు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలు చర్చించారు. కొన్ని రోజులుగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు నియో జకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నామినేషన్ల పరిశీలన పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణా మాలు, కొత్తగా పార్టీలో చేరికలు, ప్రచారవ్యూహం అంశాలను కెసిఆర్‌కు నేతలు వివరించారు.

**ప్రచారం ఉధృతం చేయాలి..** ఈ సందర్భంగా కేసీఆర్ ఎన్నికల గడువు దగ్గరపడుతున్నందున ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నందున, ఆ ప్రభావం ఉప ఎన్నిక ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రచారం, పోలింగ్ రోజు వ్యూహం, బూత్ మేనేజ్ మెంట్ వంటి అంశాలపై ముఖ్య నేతలకు కేసీఆర్ గా దిశానిర్దేశం చేశారు. ఇది ఇలా ఉంటే మాగంటి గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఉప ఎన్నిక లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్నారు.

## ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

**(మొదటి పేజీ తరువాయి)**
కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు.

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

**(మొదటి పేజీ తరువాయి)**
తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎక్కువ. ఏడాదిన్నరలో రూ. 3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం.

## రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

**(మొదటి పేజీ తరువాయి)**
స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, ఆప్తుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే మంత్రులు బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని విచారణ చేసి ఆయన అభిప్రాయాన్ని రికార్డు చేయాలని కోరారు. సుమంత్‌ను విచారించి నిజానిజాలు బయటపెట్టాలన్నారు. ఈ మొత్తం గన్నుతో గురిపెట్టిన సంఘటనలో కచ్చితంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు 15 ఎకరాలు, కొండా సురేఖ 15 ఎకరాలు తీసుకొని మొత్తం 30 ఎకరాల భూమి పంచాయితీ పెట్టుకున్నారు మంచిరేవులలో. ఈ భూమి మొత్తం నాకు కావాలంటే, నాకు కావాలి అని మంత్రి, రేవంత్ రెడ్డి, కొండా సురేఖ కొట్లాడుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరులా చేస్తారు అని. మంత్రులు కాంట్రాక్టులు, కమిషన్ల వ్యవహారాన్ని ఇంటి పంచాయితీగా మార్చారు. పొంగులేటి నా టెండర్లలో తలదూర్చారని మంత్రి కూతురు స్వయంగా చెప్పింది. బెదిరింపులు, టెండర్ల రిగ్గింగు ఇంత బహిరంగంగా దేశ చరిత్రలో ఏనాడు జరగలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేశాను అనే మంత్రి కూతురు చెప్పినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిచి పోలీసులు విచారించరా?. ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ యజమానిపైన గన్ను గురిపెట్టినప్పుడు కనీసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని, రోహిన్ రెడ్డిని, సుమంత్‌ను ఎవర్నీ కూడా పోలీసులు విచారించలేదు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరింపులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ-కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా మౌనంగా ఉన్నాయి.


## నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..

**మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!**

**నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు**

**ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం**

**నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు**



బ్యాంకు ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. డిపాజిట్ ఖాతాలు, సేఫ్టీ లాకర్లకు సంబంధించిన నామినేషన్ సౌకర్యాలలో కీలక మార్పులు తీసుకువచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం, ఖాతాదారులు ఇకపై ఒకరికి బదులుగా గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా నియమించుకోవచ్చు. ఈ కొత్త విధానం నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం 2025లో భాగంగా ఈ కొత్త నిబంధనలను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం బ్యాంకు డిపాజిట్లకు నామినీలను రెండు విధాలుగా నియమించుకునే అవకాశం కల్పించారు. ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా నలుగురు నామినీలకు ఒకేసారి లేదా ఒకరి తర్వాత మరొకరికి ప్రయోజనం అందేలా ఎంచుకోవచ్చు. అయితే, బ్యాంకుల్లోని సేఫ్ కస్టడీ వస్తువులకు, సేఫ్టీ లాకర్లకు మాత్రం ఒకరి తర్వాత మరొకరు అనే పద్ధతిలోనే నామినేషన్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది.
ఈ కొత్త విధానంలో మరో ముఖ్యమైన సౌలభ్యం కూడా ఉంది.

# రాజకీయ పార్టీ ఏర్పాటుపై కవిత కీలక వ్యాఖ్యలు



**యాదగిరిగుట్ట, అక్టోబరు23:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురు వారం) దర్శించుకున్నారు. కవితకి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో కవిత మాట్లాడారు. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తప్పకుండా తాను రాజకీయ పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ పెడితే తనకు కాదని.. ప్రజలకు మేలు జరగాలని ఉద్ఘాటించారు కవిత.తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాల గురించి తాను పుష్కలంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. రాజకీయాల గురించి తెలంగాణ జాగృతి తరపున మాట్లాడాలంటే రాజకీయ పార్టీగానే ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తానని... అందులో ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు. ఏపీలో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని తెలిపారు. కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉందని గుర్తుచేశారు. పార్టీలు ఉండటం పెద్ద విషయం కాదని ఆయా పార్టీలతో ప్రజలకు మేలు జరగాలని సూచించారు కవిత.తాను చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికే 'జనం బాట' కార్యక్రమం నిర్వహిస్తున్నానని తెలి పారు. ఎల్లుండి నుంచి 4నెలల పాటు 'జనం బాట' కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటానని వెల్లడించారు. 'జనం బాట' కార్యక్రమానికి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సుల కోసమే తాను ఇక్కడకి వచ్చానని చెప్పుకొచ్చారు. మొన్న తిరుపతి, ఇప్పుడు యాదాద్రి దేవాలయాలను దర్శించుకున్నానని తెలిపారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకునే శక్తి దేవుడు తనకు ఇవ్వాలనే దైవ దర్శనం చేసుకుంటున్నానని వివరించారు కవితఈ నెల 25వ తేదీన తమ సొంతూరు నిజామాబాద్ నుంచి 'జనం బాట' కార్యక్రమం ప్రారంభిస్తున్నా నని తెలిపారు. ఈ కార్యక్రమం 33జిల్లాల్లో 4నెలలు పాటు జరుగుతుందని వివరించారు. తాను ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు ఉంటానని.. అక్కడి సమస్యలు తెలుసుకుంటానని చెప్పుకొచ్చారు. మేధావులు, విద్యావంతులు, రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాలను కలుస్తానని వెల్లడించారు. ప్రజాసమస్యలను ఏవిధంగా పరిష్కారం చేయాలనే విషయంపై దృష్టి పెడతానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిని చక్కగా పునర్నిర్మించారని ఉద్ఘాటించారు కవిత.యాదాద్రి గుడి ప్రాశస్త్యాన్ని కాపాడే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు. తాను ఇవాళ యాదాద్రి ఆలయానికి వస్తుంటే విచిత్రమైన హోర్డింగ్‌లను చూశానని. అలాకాకుండా తిరుమలలో మాదిరిగా స్వామి వారి హోర్డింగ్‌లు, చిత్రపటలే ఇక్కడ ఉండేలా చూడాలని కోరారు. మళ్లీ యాదాద్రికి తాను వస్తానని... అప్పుడు ఇక్కడున్న అన్ని సమస్యలపై వివరంగా మాట్లాడతానని చెప్పుకొచ్చారు. తెలంగాణ జాగృతి ఎన్జీవోగా ఆవిర్భవించి 19ఏళ్లుగా కొనసాగుతోందని తెలి పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా రాజకీయాలు, సమీకరణాల గురించి తాను మాట్లాడానని పేర్కొన్నారు కవిత.

# 908 కేజీల గంజాయి పట్టివేత ముగ్గురి అరెస్ట్



**హైదరాబాద్అక్టోబర్ 23:** నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. 1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్ / గంజాయి ట్రాన్స్‌పోర్టర్, %ూ% 2 షేక్ సోహైల్, 3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు.గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

# మంత్రి జూపల్లి వర్సెస్ ఐఏఎస్ అధికారి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన రిజ్వీ





**హైదరాబాద్అక్టోబర్ 23:** రాష్ట్రంలో ఎక్సైజ్ హోలోగ్రామ్ టెండర్ల వ్యవహారంలో చోటు చేసుకున్న పరిణామాలు ఓ సీనియర్ ఐఏఎస్? అధికారి స్వచ్ఛ ంద పదవీ విరమణకు దారి తీశాయి. ఏడాదికి పైగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ కార్య దర్శి రిజ్వీ మధ్య ఈ హోలోగ్రామ్ టెండర్ల వ్యవహారం నలుగ ుతూ వస్తోంది. తన ఆదేశాలు అమలు చేయని రిజ్వీపై చర్యలు తీసుకోవాలంటూ ఈ నెల 22వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు మంత్రి జూపల్లి నాలుగు పేజీలతో ఫిర్యాదు లేఖను రాశారు. హోలో గ్రామ్ టెండర్ల ఒప్పందం : మద్యం సీసాల కదలికను తెలుసుకోవడానికి హోలోగ్రామ్ లేబుల్స్‌ను వాడతారు. ఇవి మద్యం బాటిళ్లను ట్రాకింగ్ చేయడమే కాకుండా నకిలీ మద్యం విక్రయాలను అడ్డుకునేం దుకు, పన్నుల రాబడిని పెంచేందుకు దోహదం చేస్తాయి. 2013 ఆగస్టు 21న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో ఈ హోలో గ్రామ్ టెండర్ల ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం 2014 జులై 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. 2019 జూన్ 30న ముగిసింది. 2019 జులై 1వ తేదీ నుంచి నూతన ఒప్పందం అమలులోకి రావాల్సి ఉంది. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా అప్పటి నుంచి ఎప్పటికప్పుడు ఆబ్కారీ శాఖ పాత ఒప్పందాన్నే పొడిగించుకుంటూ వస్తోంది. 2022 అక్టోబర్ 15వ తేదీన ఇచ్చిన జీవో ప్రకారం కొత్తగా హోలోగ్రామ్ టెండర్లు ఖరారు చేయాల్సిందిగా ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గత ఏడాది ఆగస్టు 13వ తేదీన ఎక్సైజ్ కార్యదర్శి రిజ్వీని ఆదేశించారు.నిపుణుల కమిటీ ఏర్పాటు : తర్వాత గత ఏడాది సెప్టెంబర్ 24న ఈ టెండర్లు ఖరారు చేసేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అదే నెల 27వ తేదీన ఆ కమిటీని రద్దు చేశారు. ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండానే తిరిగి అక్టోబర్ 17న నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. డిసెంబర్ 9న మంత్రిని కాదని, ఇందుకు సంబంధించిన దస్త్రాలను ముఖ్యమంత్రికి పంపారని జూపల్లి ఇచ్చిన నాలుగు పేజీల ఫిర్యాదులో పేర్కొన్నారు.ఏమేం జరిగిందో తేదీలతో సహా ఫిర్యాదు : ఇది ఆ శాఖ మంత్రి ఆదేశాలను ఉల్లంఘించడమేనని ఆయన ఆరోపించారు. ఇప్పటికే నిర్ణయం తీసుకున్నందున ముందుకు వెళ్లాలని డిసెంబర్ 14వ తేదీన రిజ్వీని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఈ హోలోగ్రామ్ టెండర్ల విషయంలో ఎప్పటికప్పుడు కాలయాపన చేసుకుంటూ వస్తున్నారని మంత్రి తేదీలతో సహా ఏమేమి జరిగిందో సవివరంగా ఫిర్యాదులో రాసుకొచ్చారు.ఈ ఏడాది ఏప్రిల్ 30వ సరఫరా చేసేందుకు టెండర్లు వేశాయి. నిపుణుల కమిటీ ద్వారా ఈ టెండర్లు కొనసాగకపోవడంతో అనేక అనుమానాలకు దారి తీసినట్లు మంత్రి వెల్లడించారు. టెండర్ ప్రాసెస్‌ను ముందుకు తీసుకెళ్లక పోగా, పాత టెండర్‌దారిలోనే ఈ హోలోగ్రామ్‌లను సరఫరా చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.రిజ్వీ అఖిల భారత సేవల నియమావళి ప్రకారం : టెండర్ల విషయాల్లో కానీ, ఆర్థిక అంశాల్లో కానీ నియమాలను కచ్చితంగా పాటించేలా చూడటం ప్రభుత్వ విధానమని, తగిన అధికారం లేకుండా ఏ కాంట్రాక్టర్‌ను కొనసాగించడానికి వీలు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. శాఖ మంత్రిగా తన ఆదేశాలను పాటించకపోవడం దుష్ప్రవర్తన కిందకు వస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానంగా రిజ్వీ అఖిల భారత సేవల నియమావళి ప్రకారం, ప్రజా ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు.తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు : పౌర సేవకుడిగా పదవిని దుర్వినియోగం చేశారని, నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారన్నారు. చట్టబద్ధమైన ఆదేశాలను అమలు చేయడంలో వైఫల్యం చెందారని, అంకిత భావంతో విధులను నిర్వర్తించడంలో వైఫల్యం చెందారని ఫిర్యాదులో రాసుకొచ్చారు. జవాబుదారీతనం లేకుండా వ్యవహరించారని, విధుల పట్ల అంకిత భావం లేదని ఆ అధికారి వైఫల్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు మంత్రి ఫిర్యాదు చేశారు.ఐఏఎస్? అధికారి స్వచ్ఛంద పదవీ విరమణ : ఇదిలా ఉండగానే, రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకోవడంతో ఆయన స్థానంలో వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా కొనసాగుతున్న రఘునందన్ రావుకు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. మంత్రి ఆదేశాలను లెక్క చేయకపోవడంతో ఇద్దరి మధ్య తలెత్తిన పాలనాపరమైన వివాదం ముదిరి ఏకంగా ఓ సీనియర్ ఐఏఎస్? అధికారి స్వచ్ఛంద పదవీ విరమణ చేసేందుకు దారితీయడం గమనార్హం.

# టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం ప్రతీ శనివారం అక్కడకు ప్రత్యేక బస్సులు




**హైదరాబాద్ :** శ్రీ భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) భక్తుల సౌకర్యార్థం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుండి పుట్టపర్తికి ప్రత్యేక బస్సు సేవలను నడపడానికి హైదరాబాద్-1 డిపో ప్రణాళిక వేసింది.నవంబర్ నెలలో సాయి బాబా భక్తుల కోసం ప్రత్యేక సేవలు. హైదరాబాద్-1 డిపో మేనేజర్ ఎం. వేణుగోపాల్ ఈ ప్రత్యేక బస్సుల వివరాలను వెల్లడించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పుట్టపర్తికి చేరుకోవడానికి ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబర్ నెలలో వచ్చే ప్రతి శనివారం రోజున ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయి. నవంబర్ 1, 8, 15, 22వ తేదీల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.ప్రతి శనివారం సాయంత్రం 6 గంటలకు మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) నుంచి ఈ బస్సులు బయలుదేరి.. మరుసటి రోజు ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటాయి. తిరుగు ప్రయాణంలో అదే రోజు ఆదివారం సాయంత్రం 6 గంటలకు పుట్టపర్తి నుంచి బయలుదేరి.. మరుసటి రోజు సోమవారం తెల్లవారుజామున 4 గంట లకు ఎంజీబీఎస్ చేరుకుంటాయని డిపో మేనేజర్ వివరించారు.ఈ ప్రత్యేక సేవల్లో 36 సీట్లతో కూడిన సూపర్ లగ్జరీ బస్సులను ఉపయోగిస్తున్నారు. ఒక్కరికి రూ. 2,100 ఛార్జీ వసూలు చేయను న్నారు. భక్తులు తమ ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా చేసుకోవడానికి ముందుగానే సీట్లను రిజర్వ్ ( చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.టిక్కెట్ బుకింగ్ వివరాలు.పుట్టపర్తి ఆంధ్రప్రదేశ్‌లోని అనంత పురం జిల్లాలో ఉంది. సత్యసాయిబాబా ప్రశాంతి నిలయం ఇక్కడ నెలకొని ఉంది. శతజయంతి ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున.. ఆర్టీసీ ఈ ప్రత్యేక ఏర్పా ట్లను చేపట్టింది. టిక్కెట్ బుకింగ్ కోసం దగ్గరలోని బుకింగ్ ఏజెంట్లను గానీ... టీజీఎస్ ఆర్టీసీ అధికారిక ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా గానీ సీట్లను రిజర్వ్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలు, సందేహా లు ఉంటే **9440566379, 7382824794**సంప్రదించవచ్చని అధికారులు తెలియజేశారు

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తి ఆపలేదు



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపును ఏ శక్తి ఆపలేదని హైదరాబాద్ యూత్ కరేజ్(హెచ్‌వైసీ) వ్యవస్థాపకుడు సల్మాన్ ఖాన్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సల్మాన్ ఖాన్ గులాబీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నా నామినేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా అడ్డుకుంది. నన్ను పోటీకి దూరంగా ఉంచేందుకు కాంగ్రెస్ నేతలు ఎన్నో ప్రయత్నాలు చేశారు. నిన్నట్నుంచి నన్ను కొనేందుకు పెద్ద పెద్ద కాంగ్రెస్ నాయకులు విశ్వ ప్రయత్నం చేశారు. కాంగ్రెస్‌లో చేరితే ఏమీ కావాలంటే అది చేసి పెడతామని ఆశ చూపారు. అమ్ముడు పోయే వాణ్ని కాదని కాంగ్రెస్ నేతలకు స్పష్టం చేసి కేటీఆర్‌ను కలిశాను. తెలంగాణ కొసం పోరాడిన యోధుల పార్టీలోనే చేరాలని నా అభిమానులు సూచించారు అని సల్మాన్ ఖాన్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు స్మశాన వాటిక కూడా కేటాయించలేదు .ఇక ఏమిస్తుంది..? ముస్లింల ఓట్లు దండుకుని వారిని ధోఖా చేసిన పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీలో ముస్లిం నాయకులను కుట్ర పూరితంగా ఎదగనివ్వడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఒక్కరైనా ముస్లిం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లేరు. కేబినెట్‌లో ముస్లింలకు స్థానం కల్పించలేదు. సెక్యులర్ విలువలను రేవంత్ రెడ్డి మంట గలుపుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లింలకు శ్మశాన వాటిక స్థలం ఇచ్చే బాధ్యత నాది. ఈ ప్రభుత్వంతో కొట్లాడి ఇప్పిస్తా.. ఒకవేళ ఇవ్వకపోతే, రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు, మొదటి వారంలోనే జీవో తీసుకొచ్చి స్థలం ఇస్తాం. ప్రభుత్వ స్థలం దొరకకపోతే, ప్రైవేట్ స్థలాన్ని కొని అయినా ఇస్తాం. కేసీఆర్ హయాంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల శ్మశాన వాటిక కోసం 125 ఎకరాల భూమిని ఇచ్చాం అని కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డి మిలిటరీకి చెందిన స్థలాన్ని ముస్లిం శ్మశాన వాటికకు ఇచ్చాడు. గంగా జమునా తెహజీబ్‌ను కాపాడిన నాయకులు కేసీఆర్, కేటీఆర్ అని సల్మాన్ ఖాన్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలవడం ఖాయమైపోయింది. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే. తెలంగాణ అంతటా గులాబీ జెండా ఎగిరేలా మా హెచ్‌వైసీ సంస్థ కృషి చేస్తుంది. నేను ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి వచ్చా. మా వాళ్ళే కొందరు నన్ను ఎదగకుండా ఎన్నో అవాంతరాలు సృష్టించారు. కష్టకాలంలో బీఆర్ఎస్ నన్ను అక్కున చేర్చుకుంది. గతంలో కేసీఆర్, కేటీఆర్‌లను భాధ పెట్టే విధంగా మాట్లాడినందుకు క్షమాపణ చెబుతున్నా. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఇంట్లో బీఆర్ఎస్ గెలవాలని కోరుకుంటున్నారు. కేటీఆర్ నాయకత్వంలో పని చేసే రావడం సంతోషంగా ఉంది అని సల్మాన్ ఖాన్ స్పష్టం చేశారు

# దేవరకొండ అభివృద్ధికి రూ.460 కోట్లు మంజూరు



**దేవరకొండ, అక్టోబర్ 23 :** దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి గిరిజన సంక్షేమ శాఖ అలాగే హ్యామ్ పథకం నుండి సుమారు రూ.460 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. గురువారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లకు గాను గిరిజన సంక్షేమ శాఖ నుండి సుమారు రూ.28 కోట్లు, అదేవిధంగా హ్యామ్ పథకం నుండి రూ.327 కోట్లు నిధులు మంజూరైనట్లు చెప్పారు. త్వరలో ఆయా పనులకు టెండర్లు పిలిచి పనులను ప్రారంభిస్తామని తెలిపారుదేవరకొండ, చందంపేట, నేరేడుగొమ్ము, చింతపల్లి, ఉండమల్లేపల్లి, గుర్రపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు బీటీ రోడ్లు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా దేవరకొండ రోడ్డు వయా దిండి రోడ్డు నుండి శ్రీశైలం మెయిన్ రోడ్డు వరకు, కొండమల్లేపల్లి నుండి ధర్వేశిపురం వరకు, గుంటుపల్లి నుండి కంబాలపల్లి వరకు బీటి రోడ్డు పనులకు మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ముత్యాల సర్వయ్య, వెంకటయ్య గౌడ్, యాదవ్, బిక్కు నాయక్, కుర్ర రామ్ సింగ్, మల్లారెడ్డి, యూనిస్, బాబురామ్ నాయక్ పాల్గొన్నారు.

# మూసీ వంతెనలకు మోక్షం ఎప్పుడో



**హైదరాబాద్ :** మూసీ నది దిగువకు వెళ్లే కొద్దీ వంతెనల పరిస్థితి మరింత ప్రమాదంలో పడుతోంది. వరద ఉద్ధృతి ఒక కారణమైతే వాటిపై పర్యవేక్షణ కొరవడటం మరో కారణం. ఇందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయి చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వంతెనలు. నిత్యం లక్షలాది వాహనాల రాకపోకలు ఈ వంతెనలపై సాగుతుం టాయి. ఇటీవల వరదలకు చాదర్‌ఘాట్ చిన్న వంతెన దెబ్బతిన గా మూసారాంబాగ్ వంతెన పూర్తిగా మూసివేసే పరిస్థితి తలెత్తిం ది. ఇప్పుడు ఏకంగా మూసారాం బాగ్ పాత వంతెనను కూల్చివే స్తున్నారు. మరీ ఎందుకిలా వంతెనలను కాపాడుకునే ప్రయత్నం, కొత్త వంతెనల నిర్మాణాలకు మార్గమే లేద మూసీ నదిలో వరద ప్రవాహం పెరిగినప్పుడల్లా వాహనదారులు ఇబ్బందులు పడాల్సిందేనాకొట్టుకుపోయిన గ్రిల్స్ : మూసీనది వంతెనల్లో చాదర్‌ఘాట్ వద్ద ఉన్నవి చాలా కీలకం. శతాబ్దాల క్రితం నిర్మించిన ఈ బ్రిడ్జ్‌లపై వాహనాల రాకపోకలు నిరంతరం కొనసాగుతుంటాయి. ఇటీవల వచ్చిన వరదలను తట్టుకొని పాత వంతెన నిలబడగా దాని పక్కనే ఉన్న లో లెవెల్ వంతెన మాత్రం ఊగిసలాడింది. వరద ఉద్ధృతికి వంతెన గ్రిల్స్ కొట్టుకు పోయాయి. అక్కడ కొత్త వంతెన నిర్మించాలని ఏళ్లుగా ప్రతిపాద నలు సిద్ధం చేస్తున్న కార్యాచరణకు నోచుకోవడం లేదు.వరదలకు బలహీనంగా మూసీ వంతెనలు అర్ధాంతరంగా ఆగిపోయిన వంతెన నిర్మాణం : హైదరాబాద్ నగరం మధ్యన 55 కిలోమీటర్ల పొడవున ప్రవహించే మూసీపై శతాబ్దాల కిందట నిర్మించిన వంతెనల పరిస్థితి ఇది. అవి ప్రస్తుత అవసరాలకు సరిపోవట్లేదు. కొన్ని ప్రమాదకరంగా మారాయి. ఈ నేపథ్యంలో పురపాలక శాఖ మూసీపై 545 కోట్ల రూపాయలతో 15 చోట్ల వంతెనలు నిర్మించాలని జీహెచ్‌ఎంసీ, హెచ్ఎండీఏ, హెచ్ఆం ్డీసీఎల్, కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను రెండేళ్ల కిందట ఆదేశించింది. 2023లో హెచ్ఆర్‌డీసీఎల్ 2 వంతెనలకు టెండర్లు పిలిచింది. ఇతర సంస్థలు సైతం టెండర్లు పిలవడానికి సిద్ధమయ్యాయి. జీహెచ్?ఎంసీ ఆధ్వర్యంలో 7, జీహెచ్?ఎంసీ ఆధ్వర్యంలో 4, హెచ్ఆర్‌డీసీఎల్ 3 ప్రాంతాల్లో, కుస్సాడ్ ఒకటి చొప్పున వంతెన నిర్మించాల్సి ఉండగా అవన్నీ అర్థాంతరంగా ఆగిపోయాయి. నిత్యం ట్రాఫిక్ సమస్య : హైదరాబాద్ రహదారుల అభివృద్ధి సంస్థ కూడా 12.88 కోట్లతో సన్ సిటీ-చింతల్‌మెట్ ప్రాంతాల మధ్య ఒకటి, పీర్జాదిగూడ వద్ద మూసీపై 40.02 కోట్లతో మరో వంతెన నిర్మాణానికి టెండరు నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు గుత్తేదారును ఖరారు చేసింది. ఇది హైలెవల్ బ్రిడ్జి కావడంతో నాగోల్-పీర్జాదిగూడ మధ్య 5 నుంచి 8 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని నిర్ణయించారు. పనులూ మొదలుపెట్టారు. నాగోల్ బండ్లగూడ నుంచి మూసీ వరకు 100 అడుగుల వెడల్పుతో 2 కిలోమీటర్ల పొడవున లింకు రోడ్డును నిర్మించారు.

# రక్తహీనత, పోషణా లోపం లేని మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలి



**మెదక్ రూరల్, అక్టోబర్ 23 :** పోషన్ అభియాన్ జాతీయ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ్ మాసం కార్యక్రమాన్ని శ్రీ శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంపూర్ణ ఆహారం, పిల్లలు ఆడుకునే బొమ్మలు, ప్రకృతిలో దొరికే ఆకుకూరలు, పిండి పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రక్తహీనత, పోషణ లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. బాల్య వివాహాలు జరిపిస్తే పెళ్లికొడుకు, ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా.. పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. అంగన్వాడీ సెంటర్లలో ప్రతి రోజు కోడిగుడ్లు, పాలు ఇస్తున్నారని%ా% వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని%ా% తెల్లటి అన్నం మాత్రమే తినడం వల్ల రక్తం రాదని.. ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు.. బిడ్డకు కనీసం మూడు సంవత్సరముల గ్యాప్ ఉండాలన్నారు.

# పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు వైసీపీపై రఘురామ సెటైర్లు



**విశాఖపట్నం, అక్టోబరు23:** విశాఖపట్నానికి డాటా సెంటర్‌రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డాటా సెంటర్ కారణంగా.. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు రావడం ఖాయమని ఉద్ఘాటించారు రఘురామ.(గురువారం) విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు. అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామ.జగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ల సీట్ల సంఖ్య కంటే తక్కువగానే డొనేషన్లు సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసీపీ కోటి సంతకాలు చేసుకుంటారా..? లేదా ఐదు కోట్ల సంతకాలు చేసుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామని విమర్శించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి మరో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని ఉద్ఘాటించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ నియోజకవర్గంలో కూడా నెలకి రెండుసార్లు చెక్కులు పంపిణీ చేస్తామని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

# కత్తులు పట్టేవాడికి కంప్యూటర్ ఏం తెలుసు.. జగన్‌పై ఎంపీ ఫైర్




**విశాఖపట్నం, అక్టోబర్ 23:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే స్క్రిప్ట్ ప్రసంగం చూశామని... అన్నీ అవస్తవాలే మాట్లాడారని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రజలతో పాటు దేశవిదేశాల్లో ఉన్న వారు తలదించుకునేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. జగన్ అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడారని.. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విశాఖలో డేటా సెంటర్‌పై ఆయన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని మండిపడ్డారు. కత్తులు పట్టుకున్నవాడికి... కంప్యూటర్ కోసం ఏమి తెలుసని ప్రశ్నించారు. 'డేటా సెంటర్‌కు మీరు శంకుస్థాపన చేస్తే... మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తి చేయలేదు' అని ఎంపీ నిలదీశారు.విశాఖకు డేటా సెంటర్ రావడం జగన్‌కు ఇష్టం ఉందా? లేదా?చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు... చంద్రబాబును ఘోరంగా అవమానించారన్నారు. జగన్‌లాగా వన్ టైమ్ సీఎం కాదని... చంద్రబాబు నాలుగు సార్లు సీఎం అయ్యారని తెలిపారు. హైదరాబాద్ అంటే గుర్తుకు వచ్చేది చంద్రబాబు అని అక్కడ అభివృద్ధి బాబు చలవే అని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ఇటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. అటు బీఆర్ఎస్ నేతలు ఒప్పుకుంటున్నారని తెలిపారు. పరిపాలన రాజధాని పేరుతో వైసీపీ నేతలు విశాఖను దోచుకున్నారని.. ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును చూసి ఏపీకి పెట్టుబడులు వస్తుంటే... రావద్దని జగన్ మోహన్ రెడ్డి, ఆయన టీమ్ మెయిల్స్ పెడుతున్నారని మండిపడ్డారు. మద్యంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్లలో విశాఖ డీఐజీ తనిఖీలు



**అమరావతి, అక్టోబర్ 23:** వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్ లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు. పోక్సో చట్టాలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిగతా శాఖలతో కలిసి మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైబర్ క్రైం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న ఆయన.. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెడతామని చెప్పారు.ఫేక్ ఐడీలతో ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. గంజాయి రవాణాపై గట్టి నిఘా పెట్టామని.. వినియోగం పైనా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశపడి ఫేక్ వాట్సాప్ మెసేజ్ లు, మెయిల్స్ నమ్మవద్దన్నారు. ఉత్తరాంధ్రలో మావోయిస్టు ప్రాబల్యం లేదని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వారు మావోయిస్టు ఉద్యమంలో ఉంటే బేషరతుగా లొంగిపోవాలని ఇప్పటికే పిలుపునిచ్చామని వివరించారు.

# విజయవాడ ఎంపీపై ఎమ్మెల్యే కొలికపూడి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** వివాదస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో నిలిచే తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌ఈసారి సొంత పార్టీకి చెందిన ఎంపీపై అవినీతి ఆరోపణలు చేసి కలకలం సృష్టించాడు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ కేశినేని చిన్ని రూ. 5 కోట్లు డిమాండ్ చేయగా వివిధ రూపాల్లో వాటిని అందజేసినట్లు వాట్సప్‌లో బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను బహిర్గతం చేయడం ఏపీ రాజకీయాల్లో సంచలనం రేకెత్తిస్తుంది.రూ.60లక్షలను తన అకౌంట్ నుంచి, మిగతావి ఎంపీ పీఏ మోహన్‌కు తన స్నేహితులు అందజేశారని ఆరోపించారు. ఈ విషయంలో నిజం గెలవాలి.. నిజమే గెలవాలంటూ పోస్టు చేశారు. అయితే కొలికపూడి అబద్దాలు ఆడుతున్నారని ఎంపీ చిన్ని ఖండించారు. తాను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని స్పష్టం చేశారు. తానేంటో విజయవాడ ప్రజలకు తెలుసని అన్నారు. కొలికపూడి గతంలో తనను దేవుడిగా పోల్చి నేడు దయ్యంగా వర్ణిస్తుండడాన్ని తప్పుబట్టారు.కాగా ఇరువురి మధ్య వివాదంపై టీడీపీ అధిష్టానం వెంటనే స్పందించింది. కొలికపూడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇరువురితో శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వీరిద్దరు వివాదాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకోనున్నారు.

# పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు వైసీపీపై రఘురామ సెటైర్లు



**విశాఖపట్నం, అక్టోబరు23:** విశాఖపట్నానికి డాటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డాటా సెంటర్ కారణంగా. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు గురువారం) విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు..? అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామజగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ల సీట్ల సంఖ్య కంటే తక్కువగానే డొనేషన్లు సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసీపీ కోటి సంతకాలు చేసుకుంటారా..? లేదా ఐదు కోట్ల సంతకాలు చేసుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామని విమర్శించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి మరో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని ఉద్ఘాటించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ నియోజకవర్గంలో కూడా నెలకి రెండుసార్లు చెక్కులు పంపిణీ చేస్తామని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

# నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి



**అమరావతి, అక్టోబర్ 23:** నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు. ఇందుకోసం నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారుల (డి.డి.ఓ.) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు.గురువారం) మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని పవన్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు, పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొ ందించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందన్నారు. ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి, పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు.నిధుల వినియో గం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

# భారీ వర్షాలు అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశం



**అమరావతి, అక్టోబర్ 23:** దుబాయ్ పర్యటనలో బిజీబిజీగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ఠ పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్ నిర్లక్ష్యంపై చర్యలు తప్పవ్



**అనంతపురం:** విస్తృతస్థాయి సమావేశానికి పూర్తి సమాచారంతో కాకుండా నిర్లక్ష్యంగా వస్తే చర్యలు తప్పవని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి పరిధిలోని సొసైటీల సీఈఓలు, బ్యాంకుల అధికారులు, ఉద్యోగులపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని సూచించారు. మండలంలోని ఆర్ కన్వెన్షన్ హాల్‌లో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పీఏసీఎస్‌ల పాలకవర్గం, సంఘం సిబ్బంది, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్లు, సూపర్‌వైజర్ల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశానికి ఎమ్మెల్యే పరిటాల సునీత, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ హాజరయ్యారు. సొసైటీల సీఈఓలు తమ పరిధిలోని రైతులు, రుణాలు, ఇతరత్రా వాటి గురించి తెలియజేశారు. ఇందులో కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లికి సంబంధించిన అధికారులు సరైన వివరాలు వెల్లడించకపోవడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు పంట రుణాలు ఇచ్చేందుకు కూడా అధికారులు నిబంధనలు అంటూ అడ్డు చెబుతున్నారని పలువురు సొసైటీల చైర్మన్లు ప్రస్తావించారు.వైసీపీ హయాంలో అక్రమంగా ఇచ్చిన రుణాలపై విచారణ చేయాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముట్టిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో అనువుగాని చోట గోదాములు కట్టారన్నారు. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చడానికే వాటిని నిర్మించారన్నారు. అవన్నీ బ్యాంకులకు భారంగా మారాయన్నారు. కొండగుట్టల్లో కడితే వాటిని ఎలా వినియోగించుకోవాలో అర్థంకావట్లేదన్నారు. త్వరలోనే వన్‌టైం సెటిల్‌మెంట్ అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు సీఈఓ సురేఖ, డీజీఎం రాంప్రసాద్, రాప్తాడు నియోజకవర్గంలోని సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పాముగాయి రఘు, కృష్ణమోహన్ చౌదరి, నరసింహులు, నెట్టెం వెంకటేశ్వర్లు, ముత్యాలు, గోపాల్, లింగన్న, బ్రహ్మానందరెడ్డి, కన్వీనర్లు జింకా సూర్యనారాయణ, కొండప్ప, శ్రీనివాసులు, ముత్యాలురెడ్డి, సీనియర్ నాయకులు రామ్మూర్తినాయుడు, సుధాకర్‌నాయుడు, రంగయ్య, దండు ఓబులేసు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# భోగాల కోసం రుషికొండ ప్యాలస్ కట్టించుకున్న పెద్ద మనిషి జగన్



**అమరావతి, అక్టోబర్ 23:** సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ చేసిన కామెంట్లు చూస్తే పాపాలు చేసే వాళ్లు నీతులు చెప్పినట్లు ఉన్నాయని దుయ్యబట్టారు.ఇక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ..' తాను చేసే నకిలీ మద్యం వ్యవహారంతో తనకు సంబంధం లేదని జగన్ బుకాయిస్తాడు. తనకు సంబంధం లేని గూగుల్ అంశంలో తానే క్రెడిట్ దక్కించుకునేలా మాట్లాడుతున్నాడు. డ్రాయర్ల కంపెనీని వెళ్లగొట్టిన వ్యక్తి డేటా కంపెనీ తెచ్చారట. ఇలాంటివి మాటలు చెప్పుకోవడానికైనా సిగ్గుండాలి, మాట్లాడ్డానికైనా జగన్ బుద్ధి ఉండాలి. డేటా సెంటంటే దానికేం సీన్ లేదు. అదో గొడౌన్ మాత్రమేనని సాక్షిలో రాయిస్తారు. మళ్లీ దాన్ని రాష్ట్రానికి తానే తీసుకొచ్చానని అంటాడు. అప్పట్లో కియా కార్ల కంపెనీని తెచ్చింది.. తన తండ్రేనని, ఇప్పుడు గూగుల్ సంస్థను తానే తెచ్చానని చెప్పుకుంటున్నాడు. గూగుల్ సంస్థనైనా తాడేపల్లి ప్యాలెస్ గూట్లో పెట్టేసే ఇంటర్నేషనల్ నేరస్తుడు జగన్. పెట్టుబడులు రాకుండా చేసి... సొంత కంపెనీల ద్వారా మద్యం సరఫరా చేయించి ప్రజాధనాన్ని గుటుక్కుమని మింగిన జగన్... గూగుల్ తెచ్చారా...ఇక మద్యం విషయంలోనూ జగన్ అనేక అసత్య మాట్లాడారు.స ర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ చేసిన కామెంట్లు చూస్తే పాపాలు చేసే వాళ్లు నీతులు చెప్పినట్లు ఉన్నాయని దుయ్యబట్టారు. జనార్దన్ రావు-జోగి బంధం బయటపడిన తర్వాత కూడా ఇంకా అవాకులు చవాకులు పేల్చుతున్నారు. జోగి-జనార్దన్ రావు కాంబినేషనులో నకిలీ మద్యాన్నితయారు చేయించింది చాలక... ఇంకా పిచ్చి కబుర్లు చెబుతారా?. క్యూఆర్ కోడ్ తో వాస్తవాలేంటో తెలుసుకోండంటే... డైవర్షన్ అంటావేంటి జగన్. మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ దుకాణదారులే కాదు... వినియోగదారులు కూడా స్కాన్ చేసుకోవచ్చు. కావాలంటే జగన్ కూడా స్కాన్ చేసి తెలుసుకోవచ్చు. భోగాల కోసం రుషికొండ ప్యాలెస్ కట్టుకున్న పెద్ద మనిషి... భోగాపురం ఎయిర్ పోర్టు గురించి మాట్లాడ్డం విడ్డూరంగా ఉంది. ఇన్నాళ్లూ జగన్ సగం పిచ్చొడనుకున్నాం.. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలను చూస్తే...పూర్తి గా పిచ్చోడు అని తెలిసింది' అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅన్నారు.

# డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం !

దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్ధిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని




రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలీటి మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

---

# చిత్తశుద్ధితోనే గాజాలో శాంతి

**• పరస్పర విశ్వాసం కూడా ముఖ్యం**

**గాజా,అక్టోబర్23:** కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి పది రోజులు గడిచినా తమ జీవితాల్లో చెప్పుకోదగ్గ మార్పులేమీ కనిపించడం లేదని అటు పాలస్తీనియన్లు, ఇటు ఇజ్రాయిల్స్ వాపోతున్నారు. ఇజ్రాయిల్ బలగాలు చెదురుమదురుగా కాల్పులు జరుపుతునే వున్నాయని, ఆహార ట్రక్కులు రాకుండా అడ్డుకుంటునే వున్నాయని, దాంతో తమకు పాట్లు తప్పడం లేదని వారు పేర్కొం టున్నారు. గాజాలోకి ప్రవేశించేందుకు ఆరు వేలకు పైగా ట్రక్కులు వేచి వున్నాయని యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ తెలిపింది. ఇదిలావుండగా, దాడుల సమయంలో శిధిలాల గుట్టల కింద చిక్కుకునిపోయి మరణించిన తమ వారి మృతదేహాలను వెలికి తీయడం రోజురోజుకు సవాలుగా మారుతోంది. ఇంకా వేలాది మృతదేహాలు అక్కడే వున్నాయని గాజా పౌర రక్షణ దళ సభ్యులు తెలిపారు. పరిమితమైన పరికరాలు వుండడంతో పని సాగడం లేదని చెప్పారు. హమాస్ తన వద్ద గల మరో ఇద్దరు బందీల మృతదేహాలను ఇజ్రాయిల్‌కు గత రాత్రి అప్పగించింది. వీరిలో ఒకరు సైనికుడు కాగా, మరొకరు సామాన్య పౌరుడు. మరోవైపు ఇజ్రాయిల్ కూడా మరో 30మంది పాలస్తీనియన్ల మృతదేహాలను



అప్పగించింది. వారి శరీరాలపై వేధించిన, కొట్టిన గుర్తులు కనిపిస్తున్నాయని గాజా ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. కళ్లకు గంతలు కట్టేసి, చేతులకు సంకెళ్లు వేసి కూడా వున్నాయని పేర్కొన్నారు. గాజాలో టుఫా ప్రాంతంలో ఇజ్రాయిల్ బలగాలు జరిపిన కాల్పుల్లో ఒకరు మరణించారు. ఇదిలావుంటే కాల్పుల విరమణ ఒప్పందాన్ని సజావుగా అమలు చేయడం అంత సులభం కాదని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ నిలబెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హమాస్ ఆయుధాలన్నింటినీ అప్పగించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇకపోతే ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి, నాజీ పాలన తర్వాత జరిగిన అతి పెద్ద మానవ ఊచకోతగా చూడాలి. ఈ దాడి ప్రధానంగా జరిగింది మిలిటరీ మీద కాదు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం చనిపోయిన వారిలో సుమారు 850మంది పౌరులు ఉండగా 350మంది మిలిటరీ పోలీసులు ఉన్నారు. ఈ దాడిలో సేఫ్ హౌస్‌లో దాక్కోడానికి ప్రయత్నించిన సాధారణ పౌరులను, వారు పిల్లలా, వృద్ధులా అన్నదానితో సంబంధం లేకుండా మంటల్లో తగలబెట్టారని ఐక్యరాజ్యసమితి నిర్ధారించింది. లూటీలు జరిగాయని, తలలు నరికివేయడం కూడా జరిగిందని ఆ నివేదిక తేల్చిచెప్పింది. అంతేగాక సెక్సువల్ వయెలెన్స్ మీద ఐరాస సెక్రెటరీ జనరల్ జరిపిన ప్రత్యేక పరిశోధనలో కిబ్బుట్జ్ ప్రాంతంలో రేప్‌లు, గ్యాంగ్ రేప్‌లు జరిగాయని తేలింది. ఎన్నోచోట్ల స్త్రీల అర్ధనగ్న, నగ్న దేహాలు పడివున్నాయని, మర్మాంగాల ఛేదనం జరిగిందని ఆ ఐరాస బృందం కనుగొన్నది. ఈ బృందం సుమారు 5000 ఫొటోలు, 50 గంటల నిడివి ఉన్న ట్రాఫిక్ కెమెరాలతో సహా అన్ని రకాల ఆడియో, వీడియో ఫైళ్లనూ పరిశీలించి, ప్రత్యక్ష సాక్షులను విచారించి ఈ నివేదికను రూపొందించింది. మొత్తంగా ఇప్పుడు ట్రంప్ ఆదేశాలతో శాంతి ఒప్పందం కుదిరినా హమాస్ దీనికి ఎంతవరకు కట్టుబడి ఉంటుందన్నది అనుమానమే.



# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పడేనా..

**• రష్యాపై ఒత్తిడి పెంచే యత్నంలో ట్రంప్**

**• చమురు సంస్థలపై నిషేధంతో చర్యలు**

**వాషింగ్టన్,అక్టోబర్23:** రష్యా అధ్యక్షుడు పుతిన్ , ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు. రష్యాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి పక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కలవాలని, ఆంక్షలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో పాటు దాని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు గాను 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. రష్యా ఎల్ఎన్‌జీపై నిషేధం విధించడం కూడా ఇందులో ఉంది. ఇదిలాఉండగా.. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విషయంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందన్నారు.

---

# కార్తీక మాసం ప్రారంభం


**• విశేషంగా శివకేశవ పూజలు**

**• వ్రతాలు నోములకు ప్రత్యేకం**

**తిరుమల,అక్టోబర్23:** హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీకమాసం అక్టోబర్ 22 బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో వ్రతాలు, నోములకు ప్రత్యేక ప్రాధన్యం ఉంది. కార్తీక మాసం తదుపరి వచ్చే అమావాస్య వరకు అంటే నవంబర్ 20 వరకు కొనసాగుతుంది. శివకేశవులకు అత్యంత ప్రీతి పాత్రంగా ఈ మాసాన్ని చెబుతారు. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పండుగులకు కూడా విశేష స్థానం ఉంది. కార్తీకమాసంలో సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి శివకేశవ పూజలు చేస్తారు. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుందిని.. తద్వారా ఈతి బాధలు తొలగిపోతాయని విశ్వాసం. అందుకే చాలా మంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. కార్తీకమాసంలో



పండుగల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్25 శుక్రవారం నాగుల చవితితో పాటు ..మాసిక వినాయక చతుర్థి వ్రతం ఆచరిస్తారు. మరుసటి రోజును లాభ పంచమిగా ఆచరిస్తారు. ఇకపోతే అక్టోబర్27 న తొలి కార్తీక సోమవార , స్కంద షష్ఠి, ఛత్ పూజ నిర్వహిస్తారు. 29న బుధ అష్టమి వ్రతం, 30న గోపాష్టమి, మాసిక్ దుర్గా అష్టమిగా భావిస్తారు. 31న అక్షయ నవమి, జగద్ధాత్రి పూజ చేపడతారు. నవంబర్ 1శనివారం ప్రబోధిని ఏకాదశి, కంస వధ, భీష్మ పంచకంగా ఆచరిస్తారు. నవంబర్ 2 ఆదివారం తులసీ వివాహం, వైష్ణవ దేవుత్థాన ఏకాదశి, యోగేశ్వర ద్వాదశిగాను 3న కార్తీక సోమ ప్రదోష వ్రతం, వైకుంఠ ,విశ్వేశ్వర వ్రతం,చతుర్దశి పూజలు నిర్వహిస్తారు. నవంబర్4న మణికర్ణిక స్నానం, నవంబర్5 కార్తీక పూర్ణిమ,దేవ్ దీపావళి, భీష్మపంచకం ముగింపు, గురునానక్ జయంతి,పుష్కర స్నానం ఆచరిస్తారు. నవంబర్ 8 : సంకష్టహర చతుర్థి, సౌభాగ్య సుందరి తీజ్ నవంబర్ 10: కార్తీక సోమవారం కానుంది. 17న కార్తీక సోమవారం ప్రదోష వ్రతం చేపడతారు. నవంబర్ 20తో కార్తీక మాసం ముగుస్తుంది.




## కేథార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన సారాఅలీఖాన్

బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ మరోసారి ఉత్తరాఖండ్‌లోని పవిత్ర కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తాజాగా దర్శనం చేసుకున్న తర్వాత, ఆ దేవాలయంతో తనకున్న బలమైన, లోతైన అనుబంధం గురించి ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. నేను మొదటిసారిగా కెమెరా ముందు నిలబడింది ఈ పవిత్ర భూమిలోనే. నా మొదటి సినిమా జ్ఞాపకాలు, అపారమైన భక్తి ఈ ప్రదేశంతో ముడిపడి ఉన్నాయి. అందుకే ప్రతిసారీ ఇక్కడికి రావడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది అని సారా తెలిపారు. సారా అలీ ఖాన్ తరచుగా కేదార్‌నాథ్‌ను సందర్శిస్తూ, ఆ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. హిందూ దేవాలయాలను సందర్శించడం, సంప్రదాయాలను గౌరవించడం పట్ల ఆమె చూపించే ఆసక్తిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది స్కై ఫోర్స్, మెట్రో ఇన్ డీనో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సారా ప్రస్తుతం పతి పత్ని ఔర్ దో వో అనే చిత్రంలో నటిస్తుంది.

## 25న ది గర్ల్‌ఫ్రెండ్ ట్రైలర్!




ఈ యేడాది రశ్మిక వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తి జీవితంలోనూ సమ్ థింగ్ స్పెషల్. చిరకాలంగా ప్రేమించుకుంటున్న విజయ్ దేవరకొండ, రశ్మిక వివాహ నిశ్చితార్థం ఇదే యేడాది జరిగింది. అలానే యేడాది ప్రారంభంలో విడుదలైన 'ఛావా' భారీ విజయాన్ని అందుకుని, రశ్మిక సత్తాను జాతీయ స్థాయిలో మరోసారి నిరూపించింది. అయితే ఆ తర్వాత వచ్చిన 'సికిందర్, కుబేర, థామా' చిత్రాలు ఆశించిన విజయాన్ని అందుకోవడంలో విఫలమయ్యాయి. దాంతో పెద్దంత బజ్ క్రియేట్ చేసిన 'ది గర్ల్ ఫ్రెండ్'పై ఇప్పుడు అందరూ దృష్టి పెట్టారు. కంటెంట్ ప్రధానంగా నటుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా భాషల్లో విడుదల కాబోతోంది. దీనికి ముందు ఈ నెల 25న థియేట్రికల్ ట్రైలర్ రానుంది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింప చేస్తుందని నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి చెబుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరాలు సమకూర్చిన 'ది గర్ల్ ఫ్రెండ్'లోని కొన్ని పాటలు ఇప్పటికే విడుదలై శ్రోతలను ఆకట్టుకుంటున్నాయి.

## ఆశా మేరీపై ఎన్నో ఆశలు!



కొన్ని సినిమాల్లో హీరో హీరోయిన్ల క్యారెక్టర్ల కంటే కూడా ఇంకొందరు చేసే పాత్రలే సినిమాపై ఆసక్తిని పెంచుతాయి. ఇప్పుడలాంటి సిట్యుయేషన్సే ఏర్పడ్డాయి. ప్రియదర్శి, ఆనంది ప్రధాన పాత్రల్లో వస్తోన్న ప్రేమంటే సినిమాలో నటి, యాంకర్ సుమ కీలక పాత్రలో కనిపించనున్నారు. కామెడీ ప్రధానంగా వస్తోన్న ఈ మూవీలో సుమ క్యారెక్టర్ నవ్వుల్ని పూయించడమే కాకుండా ఆడియన్స్ ను అలరించడం ఖాయమనే అనిపిస్తోంది. ఎంతమంది వచ్చినా ఆమె ప్లేస్ మారలేదు తెలుగు ఆడియన్స్ అందరికీ సుమ పరిచయస్తురాలే. కేవలం యాంకర్ గా మాత్రమే కాకుండా సినిమాల్లో తన కామెడీ టైమింగ్ తో అభిమానులను అలరిస్తూ వస్తున్నారు సుమ. ఇండస్ట్రీలోకి ఎంతోమంది కొత్త యాంకర్లు వస్తున్నప్పటికీ, సుమ స్థానం మాత్రం చెక్కు చెదరలేదు. ఇప్పటికీ పెద్ద సినిమాల ఈవెంట్ అంటే దానికి హోస్ట్ గా సుమ నే ఉంటారు. తన కామెడీ టైమింగ్ తో ఆడియన్స్ ను ఎట్రాక్ట్ చేస్తూ ఎంతో హుందాగా ఈవెంట్స్ ను హోస్ట్ చేస్తుంటారు సుమ. జయమ్మ పంచాయితీలో ఆఖరిగా కనిపించిన సుమ అలాంటి సుమ ఆఖరిగా జయమ్మ పంచాయితీ అనే సినిమాలో నటించారు ఆ సినిమా ఆడకపోయినా, సుమ తన యాక్టింగ్ తో ఆడియన్స్ ను ఆకట్టుకున్నారు. ఆ సినిమాలో ఎంతో నేచురల్ ఎమోషన్స్ తో సుమ నటించిన తీరు, దానికి కామెడీని జోడించిన విధానం అందరినీ ఎట్రాక్ట్ చేసింది. ఇప్పుడు సుమ, నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా పరిచయమవుతూ వస్తోన్న ప్రేమంటే అనే రొమాంటిక్ థ్రిల్లర్ లో కీలక పాత్రలో కనిపించనున్నారు. పోలీస్ పాత్రలో సుమ మొదటి నుంచే ఈ సినిమాకు మంచి బజ్ ఉంది. సినిమా ముహూర్తానికి రానా క్లాప్ కొట్టడం, సందీప్ రెడ్డి వంగా కెమెరా స్విచ్ఛాన్ చేయడంతో పూజా కార్యక్రమాల నుంచే ప్రేమంటే అందరి దృష్టినీ ఆకర్షించింది. అయితే ఈ సినిమాలో సుమ ఆశా మేరీ అనే పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో సుమ పోలీస్ యూనీఫాంలో అందరి దృష్టినీ ఆకర్షించారు. సినిమాలో హైలైట్ గా సుమ సీన్స్ అయితే ఈ సినిమాలో సుమ క్యారెక్టర్ పోలీస్ అయినప్పటికీ ఆమె తన వృత్తి రీత్యా పెద్దగా స్ట్రిక్ట్ ఆఫీసరేమీ కాదు. పోలీసు క్యారెక్టర్ లో కూడా సుమ కామెడీ చేస్తూ కనిపించనున్నారని ఆల్రెడీ రిలీజైన కంటెంట్ చూస్తుంటే క్లారిటీ వస్తోంది. పోలీస్ ఆఫీసర్ పాత్రలో సుమ ఎలాంటి కామెడీ చేసి అలరించనున్నారో అని చూడ్డానికి ఆడియన్స్ ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. సినిమాలో ప్రియదర్శి, ఆనంది లీడ్ రోల్స్ చేసినప్పటికీ ప్రేమంటే లో సుమ నటించిన కొన్ని సీన్స్ సినిమా మొత్తానికే హైలైట్ గా నిలిచాయని, ఆమె పాత్రపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు చిత్ర మేకర్స్. మరి ఆశా మేరీ ఆడియన్స్ ను ఏ మేర అలరించి, ఆకట్టుకుంటుందో చూడాలి.

## మెహరీన్ మెరుపులు


టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాధ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆఫర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



## సంక్రాంతి రేసులోకి 'రాజాసాబ్'

### ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా కలర్‌ఫుల్ పోస్టర్

బాహుబలి, బాహుబలి–2 చిత్రాలు సాధించిన భారీ విజయాలతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన ప్రభాస్ ఆ తరువాత ఏ సినిమా చేసిన ఇండియా లెవల్‌లో ఆ చిత్రంపై అందరి అటెన్షన్ ఉంటుంది. ఇటీవల 'కల్కి..'తో మరో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ప్రభాస్ ప్రస్తుతం 'రాజాసాబ్' చిత్రంతో పాటు 'ఫౌజీ' చిత్రాల షూటింగ్‌లతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కాగా అక్టోబర్ 23న గురువారం ఈ రెబల్‌స్టార్ పుట్టినరోజు సందర్భంగా 'రాజాసాబ్'నుంచి కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేయడంతో పాటు చిత్రాన్ని జనవరి 9న సంక్రాంతి రేసులో విడుదల చేస్తున్నట్లుగా మరోసారి కన్‌ఫర్మ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ కలర్‌ఫుల్‌గా చూడగానే ఆకట్టుకునే విధంగా ఉంది. మేళతాళాలతో ప్రభాస్‌ను ఊరి ప్రజలు ఆహ్వానిస్తున్నట్లు ఉన్న ఈ పోస్టర్‌ను చూసి ప్రభాస్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మారుతి దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు కూడా మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. హారర్ కామెడి నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం దాదాపు చిత్రీకరణ పూర్తిచేసుకుంది. ఇటీవల యూరప్‌లో చివరి షెడ్యూల్‌ను పూర్తిచేసుకుందని తెలిసింది. ఇక 2026 సంక్రాంతికి 'రాజాసాబ్'తో పాటు మెగాస్టార్ చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒకరాజు', రవితేజ 'ఆర్‌టీ 76' సినిమాలు కూడా విడుదల కాబోతున్నాయి.




## మెగా అభిమానులకు తీపి కబురు.. మళ్లీ తండ్రి కాబోతున్న రామ్ చరణ్?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన కొణిదెల దంపతుల ఇంట మరోసారి సంతోషం వెల్లివిరిసింది. ఉపాసన రెండోసారి గర్భం దాల్చినట్లు తెలుస్తోంది. ఈ శుభవార్తను ఆమె స్వయంగా సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో మెగా అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. ఇటీవల దీపావళి పండుగ సందర్భంగా తన నివాసంలో జరిగిన వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను ఉపాసన పంచుకున్నారు. ఆ వీడియో ద్వారా తాను గర్భవతిననే విషయాన్ని ఆమె సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ వార్త బయటకు వచ్చిన కొన్ని రోజులకే, ఆమె కోసం కుటుంబ సభ్యులు సీమంతం వేడుకను ఘనంగా నిర్వహించినట్లు సమాచారం. ఈ కార్యక్రమం అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగినట్టు తెలుస్తోంది